ఓం శాంతి

**నిమిత్త టీచర్లు మరియు బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతి పత్రము (8-6-16)**

ప్రాణేశ్వరులు, తల్లి-తండ్రి అయిన బాప్‌దాదాకు అతి అల్లారు ముద్దు పిల్లలు, సదా ఫాలో ఫాదర్ చేస్తూ వారి సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యే రేస్ చేసే నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలోని బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులందరూ ఈశ్వరీయ స్నేహ సంపన్న మధుర స్మృతిని స్వీకరించండి.

పిదప సమాచారమేమనగా - ఇప్పుడైతే బాబా నన్ను మన ప్రియమైన ఇల్లగు మధువనములో శాంతివనములోని శక్తి భవన్‌లో కూర్చోబెట్టారు. ఇక్కడ కూర్చున్నప్పుడు ఎటువంటి వైబ్రేషన్‌లు వస్తాయంటే మొత్తము బ్రాహ్మణ పరివారమంతా మాతోటే ఉన్నట్లుగా అనిపిస్తుంది. బాప్‌దాదా మరియు మీ అందరి స్నేహము మరియు ఆశీర్వాదాల శక్తితో వాయుమండలము చాలా-చాలా శక్తిశాలిగా అయింది. ఒకే స్థానములో ఉన్నా కూడా బాబా అనేకనేక సేవలను చేయిస్తూ ఉంటారు. ఇప్పుడు ఈ జూన్ నెల అయితే మన మధురమైన మమ్మా మాసము. జూన్ 24, 1965లో మమ్మా అవ్యక్తవాసిగా అయ్యారు. దాని తరువాత సాకారములో బాబానే తల్లి-తండ్రి రూపములో పిల్లలందరి పాలన చేసారు, వాటిని గురించి ఎంత మంచి-మంచి అనుభవాలు ఉన్నాయి! మమ్మల్ని అందరూ మమ్మాతోటి ఉన్నప్పటి అనుభవాలను గురించి అడుగుతారు. నేను యజ్ఞములోకి వచ్చిన మొదట్లో వీరందరూ మమ్మా అని ఎవరిని అంటున్నారో తెలిసేది కాదు. బహుశ బ్రిజేంద్రను మమ్మా అంటున్నారేమో అని అనుకునేదాన్ని, ఎందుకంటే ఆ రోజుల్లో బ్రిజేంద్ర చాలా పెద్ద త్యాగము చేసింది. తరువాత మళ్ళీ మరొక ఆలోచన వచ్చింది, బహుశ బాబా లౌకిక పత్నిని, ఆమెను జశోద మాత అని అనేవారు, ఆమెను మమ్మా అంటున్నారేమో అని అనుకునేదాన్ని. కానీ రాధేను మమ్మా అని అనేవారని తరువాత తెలిసింది. ఆమె నాకు ముందే తెలుసు. నేను రాధేను చూసినప్పుడు ఆమెలో చాలా పెద్ద పరివర్తన కనిపించింది. చిన్న పిల్లలను సంభాళించేందుకు బాబా నన్ను బేబీ భవనంలో ఉంచారు. దీదీలతోపాటు మమ్మా వేరే భవనంలో ఉండేవారు. ఒకరోజు నేను మమ్మాను కలిసేందుకు ఆమె వద్దకు వెళ్ళినప్పుడు అక్కడ ఐదారుమంది దాదీలు మమ్మాతోటి కూర్చుని ఆత్మిక సంభాషణ చేస్తూ ఉన్నారు. వీరందరూ దాదీలని అప్పుడు నేను అనుకున్నాను. ఈ దాదీల మధ్య నేను ఎప్పుడు కూర్చుంటాను, మమ్మాతోపాటు ఉండే భాగ్యము నాకు కూడా లభించాలి అని లోపల నాకు చాలా అనిపించింది. అప్పుడు నేను మమ్మాను - మమ్మా, నన్ను అక్కడ ఎందుకు ఉంచారు అని అడిగాను. నువ్వు జనక్ కదా అని మమ్మా అన్నారు. నేను నవ్వేసాను, అప్పటి నుండి మరెప్పుడు కూడా అక్కడ నన్నెందుకు ఉంచారు అని అడగలేదు. ఎక్కడ ఉంచితే అక్కడే మంచిది. తరువాత కుంజ్ భవన్‌లో కూడా బాబా ఉంచారు, ఎక్కడ పెడితే అక్కడ హాజిర్.(మమ్మాలోని ఏ విశేషత మూలంగా వారు మమ్మా అయ్యారు?) మమ్మా త్యాగము మరియు తపస్యల మూర్తిగా ఉండేవారు. మమ్మా చరిత్ర మరియు ముఖము నుండి తపస్య ప్రకాశిస్తూ ఉండేది. వారు చాలా గంభీరంగా ఉండేవారు. మమ్మా మాట్లాడటము, నడవటము, తిరగటము, భండారాలో తిరగటము అన్నీ అతీతంగా ఉండేవి. మమ్మా చాలా తక్కువగా మాట్లాడేవారు, ఎల్లప్పుడూ చిరునవ్వు నవ్వుతూ చాలా తక్కువ మాటలలో సూచనల ద్వారా శిక్షణనిస్తుండేవారు. బాబాపై ఎడతెగని ప్రేమ ఉండేది. బాబా యొక్క అన్ని సూచనలను క్యాచ్ చెయ్యటంలో మమ్మా నంబర్‌వన్‌గా ఉండేవారు. బాబా ఆజ్ఞ అని మమ్మా ఎప్పుడూ అంటుండేవారు. మమ్మా స్లోగన్ - హుక్మీ హుక్మ్ చలా రహా హై (ఏది జరుగుతున్నా అది ఆజ్ఞాపించేవారు ఆజ్ఞాపిస్తున్నారు).

భక్తిలో జగదంబ, కాళి, సరస్వతి, వైష్ణవీదేవి, శీతలాదేవి, దుర్గ...... అని గాయనము ఏదైతే ఉందో ఆ అన్ని స్వరూపాలు మమ్మాలో ప్రాక్టికల్‌గా చూసాము. రాధే అన్న వారి పేరుకు తగినట్లుగా, ఆమె ప్రాక్టికల్‌గా సత్యయుగ రాధ సంస్కారాలను తీసుకుని యజ్ఞములోకి వచ్చింది. ఇక్కడ మళ్ళీ లక్ష్మిగా అయ్యారు, కనుక ఆ లక్షణాలన్నీ ఆమెలో చూసాము. తరువాత కాళి, మమ్మా ముందుకు వెళ్ళటంతోనే పాత సంస్కారాలన్నీ భస్మము. పెద్ద పెద్ద గృహస్థులను, పెద్ద వయసు కలిగిన ముసలివారిని కూడా మమ్మా యోగులుగా తయారుచేసారు. తినేవాటిపై, ధరించేవాటిపై దేనిపైకీ ఆమె మనస్సు వెళ్ళేది కాదు. మనము ఆ తల్లి పిల్లలము. మనము కూడా అలా తల్లిదండ్రుల అడుగులో అడుగు వేస్తూ వారి సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలి, చెప్పండి, మీరందరు కూడా అటువంటి లక్ష్యమును పెట్టుకుని పురుషార్థపు రేస్ చేస్తున్నారు కదా. ఇకపోతే, మధువనములో ఎల్లప్పుడూ అనంతమైన సేవలు జరుగుతూనే ఉంటాయి. అన్ని స్థానాల నుండి బాబా పిల్లలు అనేక మంది వచ్చి మంచిగా రిఫ్రెష్ అవుతారు. అచ్చా!

అందరికీ చాలా చాలా ప్రియస్మృతులు...

ఈశ్వరీయ సేవలో

బి.కె.జానకి దాది.

# అవ్యక్త ప్రేరణలు

## "సాధారణతలో కూడా మహానతను అనుభవము చెయ్యండి మరియు చేయించండి"

1. బ్రహ్మాబాబా సాకార సృష్టిలో సింపుల్‌గా ఉంటూ కూడా మీ అందరి ముందు శాంపుల్‌గా అయ్యారు. వారి అతి సాధారణతయే అతి మహానతను ప్రసిద్ధము చేసేది. సాధారణంగా అనగా సింపుల్‌గా లేనట్లయితే ప్రాబ్లమ్ అయిపోతుంది. జీవన పద్ధతులు కూడా సింపుల్‌గా లేని కారణంగా ఇతరులకు మరియు మీకు ఏదో ఒక ప్రాబ్లమ్ తయారవుతుంటుంది. ప్రాబ్లమ్ కలవారు సింపుల్‌గా అవ్వలేరు. గాంధీజీ సింపుల్‌గా ఉండి ఒక శాంపుల్‌గా అయ్యి చూపించారు. వారి సింపుల్ వ్యవహారమునే మహానత లక్షణంగా ఉండేది, అలా సింపుల్‌గా ఉండి శాంపుల్‌గా అవ్వండి.

2. సాధారణ కర్మ మరియు సంస్కారాలకు వశమై ఏ సంకల్పాలైతే నడుస్తాయో వాటిని పరివర్తన చేసుకునేందుకు స్వయమును మహానాత్మగా భావించండి. స్మృతి గొప్పగా ఉన్నట్లయితే సంస్కారాలు, సంకల్పాలు, మాటలు, కర్మలు అన్నీ మారిపోతాయి కనుక ఎల్లప్పుడూ మహాన్ మరియు మెహమాన్ (గొప్పగా మరియు అతిథిగా)గా భావించి నడిచినట్లయితే వర్తమానములో మరియు భవిష్యత్తులో, మళ్ళీ భక్తిమార్గములో కూడా మహిమాయోగ్యులుగా అయిపోతారు.

3. మహానాత్మల ముందు అందరూ తల వంచి వంగుతారు, వారు మరెక్కడా వంగరు. మీరు మహానాత్మలు, బాబా ఎన్నుకున్న శ్రేష్ఠ ఆత్మలు, విశ్వ రాజ్య అధికారులు, బాబా వారసత్వానికి అధికారులు, విశ్వ కళ్యాణకారులు, అటువంటి ఆత్మలైన మీరు ఎక్కడ కూడా, ఎటువంటి పరిస్థితులలో, మాయ యొక్క రకరకాల ఆకర్షణలను కలిగించే రూపాలలో మిమ్మల్ని మీరు వంచుకోలేరు. ఎటువంటి మాయ ఫోర్స్ ఉన్నాగానీ వారు వంగజాలరు.

4. ధర్మము మరియు కర్మ, ఈ రెండింటి శ్రేష్ఠతలో సమానంగా ఉండేవారే మహానాత్మలు. మహానాత్మలు ఎంత ఏకాంతవాసులుగా ఉంటారో అంతగానే రమణీకంగా కూడా ఉంటారు. ఏకాంతములో రమణీకత మాయమైపోదు. వారు ఎంత గంభీరంగా ఉంటారో అంతగానే కలుపుగోలు స్వభావము కలిగినవారుగా కూడా ఉంటారు.

5. ఎవరి ఒక్క సంకల్పము కూడా ఎప్పుడూ సాధారణంగా ఉండదో లేక వ్యర్థంగా ఉండదో మరియు ఒక్క కర్మ కూడా సాధారణంగా లేక అర్థం లేనిదిగా ఉండదో వారే మహానులు. వారి ప్రతి అడుగు, ప్రతి దృష్టి అర్థ సహితంగా ఉంటుంది. మహానాత్మల ప్రతి కర్మ చరిత్ర రూపంలో గాయనము చేయబడుతుంది. మహానాత్మల హర్షితమూర్తి, ఆకర్షణమూర్తి మరియు అవ్యక్తమూర్తుల యొక్క స్మృతిచిహ్నాము మూర్తుల రూపంలో ఉంది.

6. మధురతను ధారణ చేసేవారు ఇక్కడ కూడా మహానులుగా అవుతారు మరియు అక్కడ కూడా పదవి పొందుతారు. మధురత కలిగినవారిని అందరూ చాలా గొప్పగా చూస్తారు. కనుక ఈ మధురత అనే విశేష గుణము మహానాత్మలైన మీలో తప్పకుండా ఉండాలి. మధురత ద్వారానే మధుసూధనుడి పేరు ప్రసిద్ధము చెయ్యగలరు.

7. ఎవరైతే దయాభావనతో సంపన్నంగా ఉంటారో వారే మహానాత్మలు, వీరు ఇతరులకు సుఖమునిస్తూనే స్వయములో కూడా సుఖమును నింపుకుంటారు. సుఖాన్ని ఇవ్వటమే తీసుకోవటము. ఇతరులకు సుఖమునివ్వటం ద్వారా స్వయము కూడా సుఖస్వరూపులుగా అవుతారు మరియు ఎటువంటి విఘ్నములూ రావు. అంధులకు నయన ప్రదానం చెయ్యటం ఎటువంటి గొప్ప కార్యమో అలా అజ్ఞాన (జ్ఞాన నేత్రహీనులు) ఆత్మలకు జ్ఞాన నేత్రమును ఇవ్వటమనేది మహానాత్మల కర్తవ్యము.

8. మహారథి అంటేనే మహానులు. కానీ మహానత కేవలము సంకల్పములలోనే కాదు, అన్నింటిలో మహానత. సంకల్పాన్ని ప్రాక్టికల్‌లో తీసుకువచ్చేందుకు ఆలోచించటానికి సమయము పట్టదు. ఇది చెయ్యాలా-వద్దా, ఎలా చెయ్యాలి, ఏం జరుగుతుంది, ఇలా ఆలోచించే అవసరమే లేదు. మహానాత్మలకు సంకల్పములు కూడా ఎలా ఉత్పన్నమవుతాయంటే సంకల్పము వచ్చిందంటే అది జరిగిపోతుంది.

9. మహానాత్మలలో దయాభావనతోపాటుగా ఆత్మిక నషా యొక్క శక్తి మరియు ఆత్మికత తోడుతోడుగా కనిపిస్తాయి. కనుక మహానాత్మలుగా అయ్యి ప్రతి సంకల్పము మరియు కర్మలను చెయ్యండి. నేను సర్వాత్మలలో శ్రేష్ఠాతి శ్రేష్ఠమైన మహానాత్మను, ఇటువంటి స్మృతితో ఎవరి ఎదురుగా వెళ్ళినాగానీ మీ మహానత ముందు వారి తల వంగుతుంది.

10. మహానతను తెచ్చేందుకు జ్ఞాన సూక్ష్మతలోకి వెళ్లవలసి ఉంటుంది. ఎంతెంతగా జ్ఞాన సూక్ష్మతలోకి వెళ్తారో అంతగా మిమ్మల్ని మీరు మహానులుగా తయారుచేసుకోగలరు. మహానత తక్కువగా ఉంది అంటే అర్థం జ్ఞానసూక్ష్మతలో తక్కువ అనుభవీలుగా అయినట్లు. మహానాత్మల కర్తవ్యము ఏమిటి అన్నదానిని స్మృతిలో ఉంచుకోండి. ఒకవేళ ఏదైనా సాధారణ కర్తవ్యము చేసినట్లయితే వారిని మహానాత్మ అని అనరు.

11. మహానాత్మల భోజనము, ఆహారపానీయాలు మొదలైనవి గొప్పగా ఉంటాయి. అలాగే ఈ రోజు మా బుద్ధి యొక్క భోజనము గొప్పగా ఉందా? శుద్ధ భోజనాన్ని స్వీకరించానా? అన్నదానిని చూసుకోవాలి. మహానాత్మల ఆహారవిహారాలు కూడా గమనించటం జరుగుతుంది. ఒకవేళ ఏదైనా అశుద్ధ సంకల్పము లేక వికల్పములు లేక వ్యర్థ సంకల్పములనైనా కూడా బుద్ధిలో గ్రహించినట్లయితే ఈ రోజు నా ఆహారములో అశుద్ధత ఉంది అని భావించాలి.

12. మహానాత్మల ప్రతి వ్యవహారము ద్వారా అనగా నడవడిక ద్వారా సర్వాత్మలకు సుఖాన్ని దానం చేసే లక్ష్యము ఉంటుంది. వారు సుఖాన్ని ఇస్తారు మరియు సుఖాన్ని తీసుకుంటారు. మహానాత్మల లెక్కలో ఈ రోజు ఎటువంటి దుఃఖాన్ని ఇవ్వలేదు కదా లేక తీసుకోలేదు కదా అన్నదానిని పరిశీలించుకోండి.

13. మహానాత్మలు అనగా సదా పుణ్య కార్యాలను చేసేవారు. వారు ఎవరికైతే సుఖాన్ని ఇస్తారో ఆ తీసుకున్నవారి నుండి వీరికి ఆశీర్వాదాలు వెలువడుతాయి. వీరి ముఖ్య లక్షణము అహింస. మనసా-వాచ-కర్మణల ద్వారా ఏ విధమైనటువంటి హింస జరగలేదు కదా అన్నదానిని పరిశీలించుకోవాలి.

14. మీ జడచిత్రాల ముందుకు వెళ్ళి స్వయమే వంగుతారు. తమను తాము నీచులుగా మరియు మూర్తులను గొప్పగా భావిస్తారు. నీవు నీచుడివి అని మూర్తి అనదు కానీ స్వయమే తమ సాక్షాత్కారమును చేసుకుంటారు. అలాగే మీ ముందుకు ఎవరు వచ్చినాగానీ వీరు ఎటువంటి వారు మరియు మేము ఎటువంటివారము అన్నదానిని అనుభవము చేస్తారు.

15. మహానాత్మల ప్రతి మాట మహావాక్యంగా అనబడుతుంది. మహావాక్యము అనగా మహాన్‌గా తయారుచేసే వాక్యము. మహావాక్యము విస్తారంగా ఉండదు. వృక్షములో బీజము ఎలా గొప్పదో, దాని విస్తారము ఉండదో, అందులో మొత్తము సారము ఉంటుందో, అలా మహావాక్యములో విస్తారము ఉండదు, కానీ అందులో సారము ఉంటుంది. అలా సారయుక్తము, యుక్తీయుక్తము, శక్తియుక్తము, స్నేహయుక్తము, స్వమానయుక్తము మరియు స్మృతియుక్తము అయిన మాటలను మాట్లాడేవారే మహానులు.

16. భక్తులు నేటి మహానాత్మల ప్రతి మాటకు వెనుక సత్య వచన్ మహారాజ్ అని అంటారు. అది వ్యర్థమైనదైనా లేక గొప్పలు చెప్పుకునే మాటైనా సరే, ఇది మహానాత్మల వాక్యము అని భావించి మహత్వమును ఉంచుతారు. సత్య వచన్ మహరాజ్ అనే ఈ స్మృతిచిహ్నము ఎప్పటి నుండి మొదలైంది? మొదట యథార్థంగా ప్రాక్టికల్‌లో నడుస్తుంది, తరువాత భక్తిమార్గములో కేవలము స్మృతిచిహ్నముగా మిగిలిపోతుంది. కనుక మీ ప్రతి మాటకు ఎంతటి అద్భుతము ఉందంటే అది ఇప్పటి వరకు కూడా ఉంది, దానిని అంతిమ క్షణము వరకు కూడా చూస్తున్నారు మరియు వింటున్నారు.

## త్యాగి మరియు తపస్వీమూర్తులుగా అయినట్లయితే సేవ వెనుకవెనుకే వస్తుంది (జానకి దాది)
## 10-7-13

మూడుసార్లు ఓం శాంతి అనటం ద్వారా ఎంత లాభము ఉంది అన్నదానిని ట్రైల్ వేసి చూసారా? నేను ఊరికే అలా చెప్పటం లేదు, చాలా అనుభవముతో చూసాను, నేను ఎవరిని? నా వారు ఎవరు? శక్తి వచ్చింది. ఏం చెయ్యాలి అన్నదానిని డ్రామా అనుసారంగా చక్రాన్ని తిప్పి చూడండి. 7 రోజుల కోర్సు అని అంటారు కానీ 3 రోజులలో కూడా మంచిరీతిగా ఆత్మ, పరమాత్మ, సృష్టిచక్రముల జ్ఞానమును ఇవ్వవచ్చు. కల్పవృక్ష జ్ఞానాన్ని తరువాత మంచిగా ఇవ్వండి. మొదటగా నన్ను నేను ఆత్మగా భావించాలి, నా తండ్రి పరమాత్మ అని తెలుసుకున్నట్లయితే నాకు ఏ ప్రాబ్లమ్స్ ఉండవు, నేను ఎవరికీ ప్రాబ్లమ్‌గా ఉండను, సురక్షితం. నా అనుభవమైతే ఇదే. మీరు అంగీకరించినట్లయితే నేను ఇలా చెప్తాను – నా ప్రియమైన సహచరులు, తోడుగా నడిచే సహచరులు, ఇప్పుడు సంగమయుగములో బాబా తోడుగా ఉన్నవారు, సాక్షీలుగా అయ్యి పాత్రను పోషించేవారు, వారిలో శక్తి చాలా ఉంది. స్థూలంగా ఎవరైనా తోడు ఇవ్వవచ్చు కానీ ఒక్క బాబానే తోడు, నేను ఒంటరిని కాను. నేను ఆత్మను, నా సహచరుడు బాబా. బాబాకు చెందినవారిగా అయినప్పటి నుండి మొత్తము జీవితమంతా ఇదే అనుభవము. ఎవరికైతే ఇటువంటి అనుభవము ఉంటుందో వారు సదా అతీంద్రియ సుఖములో ఉన్నారు.

మొదటిసారి ప్రకాశమణి దాదీ లండన్‌కు వచ్చినప్పుడు నాకు ఎలా అనిపించిందంటే బాబానే వచ్చారు అన్నట్లుగా ఉన్నది. దాదీ ఎన్నిరోజులు అక్కడ ఉన్నారో అన్ని రోజులూ నాకు దాదీలో బాబా కనిపించేవారు, అసలైన దాదీ కనిపించలేదు. ఇతరుల పట్ల ఉన్న ఈ గౌరవము ఏదైతే ఉందో అది స్వయము కొరకు గౌరవమును ఇప్పించుకోవటము వంటిది.

టీచరు అక్కయ్యలు చాలా సేవ చేస్తారు కానీ త్యాగవృత్తి లేదు. నిజం చెప్పండి, మేము త్యాగవృత్తి కల తపస్వీమూర్త సేవాధారులము అని మీరు చెప్పగలరా? మొత్తము విశ్వ సేవకు ఆధారము త్యాగము మరియు తపస్య. ఎవరిలో అయితే తపస్య చేసే అభిరుచి ఉంటుందో, దాని ద్వారా ఎటువంటి బలము లభిస్తుందంటే అది చాలా సుఖమైనవారిగా ఉంచుతుంది. ఇప్పుడు మీ సభలో ఎంతమందైతే ఉన్నారో న్యూయార్క్‌లోని పీస్ విలేజ్‌లో కూడా ఇప్పుడు 750 మంది అమెరికన్ల సంగఠన ఉంది, ఇదే త్యాగము మరియు తపస్యల ఫలము.... అందరూ చాలా మంచిగా సంభాళిస్తున్నారు, మన మోహినీ బహెన్, జయంతి బహెన్, సుదేశ్ బహెన్, డా.నిర్మలల త్యాగము-తపస్యలకు ఇది ఫలము. ఇక్కడ ఎవరూ పేరు ప్రతిష్ఠలను ఆశించటం లేదు. వీరందరూ విదేశములో ఎన్నింటిని సహనము చేసి ఉంటారు! ఇక్కడ ఇండియాలో కూడా బాబా సెంటర్‌లో ఉంటూ ఇల్లు ఊడవటము, గిన్నెలు కడగటము, బట్టలు ఉతుక్కోవటము.... వీటన్నింటినీ మేము స్వయంగా చేసేవారిమి. ఇప్పటి సంగతి వేరు.

మేము కూరల గురించి కూడా ఎక్కువ ఖర్చు చేసేవారిమి కాము, చిన్న-చిన్న బంగాళాదుంపలను తీసుకువచ్చేవారిమి, వాటిల్లో బాగా నీరు వేసి ఉడికించి కూర తయారుచేసి, రెండు రొట్టెలను కాల్చుకుని ఉన్న నలుగురైదుగురు అక్కయ్యలము చాలా ప్రేమతో వాటిని తినేవారిమి. ఒక చిన్న తోట ఉండేది మరియు ఒక చిన్న హాల్ ఉండేది. ఆవు పేడను తీసి శుభ్రపరిచేవారిమి. అక్కడ క్లాస్ చేసేవారిమి, యోగము చేసేవారిమి. ఇప్పుడు చాలా సెంటర్‌లలో నీది-నాది అనేది ఎక్కువైపోయింది. వీటన్నింటినుండి ఫ్రీ అయిపోండి. మీపై చాలా బాధ్యత ఉంది. అందరూ చాలా మంచివారు, ఎవరూ మంచివారు కారు అని నేనైతే ఎప్పుడూ ఆలోచించలేదు. ఇలా ఎవరిగురించైనా అనటము అంటే సాధారణ మాటలు. వీరు ఉన్నదే ఇలా అని నేను ఎప్పుడూ అనలేదు. వీరు ఇలాంటివారు, వారు అలాంటివారు..... ఇలా అనటము కూడా చాలా పెద్ద తప్పు. తపస్య లేదు, తపస్య యొక్క గుర్తులు కూడా లేవు అని నేను నేరుగా అంటున్నాను. సేవలు చాలా ఉన్నాయి, సేవలు చాలా వృద్ధి అయ్యాయి, దాదీ సంభాళిస్తున్నారు. మన పెద్ద దాది చాలా సంభాళించారు.

దాదీల సమయములో ఒకసారి తపస్య యొక్క సంగఠనను ఏర్పాటుచేసారు, అప్పుడు దాదీలందరినీ పిలిచారు.

నలువైపుల శాంతియే శాంతి ఉన్నది. చాలా తపస్య ఉన్నది, అంతగా తపస్య చేసేవారిమి. ఇప్పుడు నా భావన ఏమిటంటే ఇక్కడ కూడా తపస్య కొరకు ఒక సమయాన్ని పెట్టండి, ఎవ్వరూ కదలకూడదు. ఎర్రలైట్ ఆపటంతోనే కదలటం మొదలైపోతుంది. బాబావారిగా అయ్యి ఇలా ఉండకూడదు. కూర్చున్నారంటే కూర్చుండిపోవాలి. ఆ సమయములో మేము ఇలా పురుషార్థము చేసేవారిమి - నేను శుద్ధ ఆత్మను, నేను శుద్ధ ఆత్మను.... వీరిలో ఏ పరివర్తన వచ్చింది అని మళ్ళీ బాబా చెక్ చేసేవారు. ఆ దృశ్యాన్ని మర్చిపోలేము. ఒకవేళ మనము బుద్ధిలో, మనసులో ఏదైనా చెత్తను చేర్చుకున్నట్లయితే అప్పుడు మనము ఏ ఆత్మలము అవుతాము? పరమాత్మ సంతానమా? పరమాత్మ సంతానము అంటే బాబా ఏదైతే చేయిస్తున్నారో దానిని చేసేవారు. తపస్యకు చెందిన విషయాలన్నింటినీ జీవితములో తీసుకువచ్చేవారే శుద్ధ ఆత్మలు. ఈ రోజుల్లో ప్రొజెక్టర్ షోలు లేక కంప్యూటర్ ద్వారా చూపించటం, టి.విలు మొదలగు వాటి ద్వారా ఎలా చూపిస్తున్నారో, అలా మొదట్లో భావన అనుసారంగా సాక్షాత్కారాలు ప్రాక్టికల్‌గా జరిగేవి. అటువంటి యోగ ప్రోగ్రామ్‌లు ఉండాలి, మేమైతే లండన్‌లో అటువంటి తపస్యను చేసి సేవలను ప్రారంభించాము. ఎవరైనా ఒకసారి వచ్చి కూర్చున్నారంటే వారికి తిరిగి వెళ్ళాలని అనిపించేది కాదు, అటువంటి వాయుమండలమును తయారుచేసి పెట్టాము.

కనుక ఓ నా మధురమైన అక్కయ్యలూ! ఈ భట్టీ ద్వారా, ఇక్కడి త్యాగ-తపస్యల వృత్తి ద్వారా, ఒక్క క్షణములో విషయాన్ని సమాప్తం చేసి మనసు సంతోషంగా, బుద్ధి చల్లగా, స్వభావము సరళంగా అయిపోవాలి. ఏమైనాగానీ, నా నోటి నుండి రాకూడదు..... విషయాలైతే బాబా ముందుకు కూడా వచ్చాయి, మమ్మా ముందుకు కూడా వచ్చాయి కానీ నేను ఎప్పుడూ కూడా నా నోటి నుండి అనలేదు. ఒక్కసారి అలవాటైనాగానీ అది ఇక వదలదు. మంచి అలవాట్లను నేర్చుకోవటానికి సమయము పడ్తుంది, కానీ ఎందుకూ పనికిరాని అలవాట్లు ఏవైతే ఉన్నాయో అవి వదిలిపెట్టవు. త్యాగవృత్తి అంటే ఏంటి? లోతులలోకి వెళ్ళండి, దేహ సహితంగా దేహ సంబంధాలనైతే వదలండి, దేహ అభిమానమునకు వశమై ఎటువంటి సంకల్పవృత్తి ఉండకూడదు. మన మనోవృత్తి స్వచ్ఛంగా ఉండాలి. మనో సంకల్పాల నుండి వృత్తి తయారవుతుంది, తరువాత ఎటువంటి వృత్తి ఉంటుందో అటువంటి దృష్టి ఏర్పడుతుంది. మనము అటువంటి ఉదాహరణగా అయినట్లయితే నిమిత్తంగా అయ్యే ఆత్మలకు బాబా నజర్ సే నిహాల్ (ఎంతో తృప్తినిచ్చే ఒక్క చల్లని చూపు) చేసే కానుకను ఇస్తారు. మన దృష్టిలో బాబా, బాబా దృష్టిలో మనము. ప్రకాశరత్నాలుగా అయ్యేందుకు బాబా ఎటువంటి దృష్టిని ఇస్తున్నారంటే మన దృష్టిలో బాబాయే కనిపించాలి, మరి అటువంటప్పుడు మనము ఎంతటి పదమాపదమ భాగ్యశాలురమయ్యాము! అలా మన దృష్టి కూడా మహా సుఖకారిగా ఉండాలి, ఎవరిని చూసినా వారు సంతోషముతో ఉప్పొంగాలి.

త్యాగము ద్వారా తపస్య మంచిగా అవుతుంది, త్యాగములో తపస్వీమూర్తి మంచిగా తయారవుతారు, ఇటువంటివారి పత్ర వ్యవహారము, సంభాషణ ఎలా అవుతాయంటే వాటిని ఇప్పుడు పరస్పరము గుర్తు తెచ్చుకుంటుంటే సంతోషము కలుగుతుంది. ఒక్కొక్కొరు ఈ కోణంలో కనిపించాలేగానీ, వీరు ఫలానా దేశములో ఉంటారు, ఫలానా పట్టణములో ఉంటారు అని కాదు. నిమిత్తమాత్రంగా కాళ్ళు అక్కడ ఉన్నాయి, అంతేగానీ ఈ ధరణిపై లేవు, అలా మన నుండి ఇతరులకు అనుభవమవ్వాలి. కొందరు ఆత్మలు విషయంలో ఇప్పుడు కూడా వారి కాళ్ళు నేలపై లేవు. ఎక్కడకి పంపిస్తే అక్కడ స్వయం కూడా సంతోషము, ఇతరులు కూడా సంతోషము. పేరు తీసుకోను, కానీ అటువంటి ఆత్మలు తయారుగా ఉన్నాయి, ప్రాక్టికల్‌గా చూపిస్తున్నారు, బాబా మన నుండి ఏం కోరుకుంటున్నారు అన్నది అనుభవం చేస్తున్నారు! ఇప్పుడు చెయ్యకపోతే ఎప్పుడు చేస్తారు, ఇప్పుడు చెయ్యకపోతే మనము పోగొట్టుకున్నట్లు. సరేలే, రాజ్యపదవి దొరకకపోతే ప్రజాపదవి అయినా సరే, అది కూడా మంచిదే, ఇంతే, ఇందులోనే సంతోషపడిపోతారు. క్వీన్ మదర్ విషయము వినిపిస్తాను, ఆమె అనేది- కృష్ణునికి ఎవరు జన్మనిచ్చినాగానీ పాలననైతే నేను చేస్తాను. క్వీన్ మదర్ శరీరము వదిలినప్పుడు, ఆ సమయములో దీదీ లేరు, షీల లేరు, ఎవరూ ఎదురుగా లేరు, పాండవ భవనములోని గదిలో శరీరము వదిలింది ఎందుకంటే వంగి ఉండాలి, నేర్చుకుంటూ ఉండాలి అనే ఈ మంత్రమే పక్కాగా ఉండేది. దీదీ లౌకిక తల్లి ఉండేది.

నేనే ఎప్పుడూ చావాలా? ఇతరులకు ఏమీ చెప్పరా అని చాలామంది అంటారు. అప్పుడు నేను అంటాను – ఏం మాట్లాడుతున్నారు? జాగ్రత్తగా మాట్లాడండి. ఇంకేమి చెప్పను? ఇటువంటి అక్కయ్యలను వద్దకు పిలిచినప్పుడు అందరూ బాబా మెడలో హారంగా అయిపోవాలి అని అనిపిస్తుంది.

అష్టరత్నాలు అనగా ఒక్క బాబా–ఇతరులెవ్వరూ లేరు. అష్టరత్నాలలోకి వచ్చేవారి సేవ అద్భుతమైనది, నంబర్‌వార్ కారు. ఎనమండగురూ ఒకలాంటివారే. కాస్త అష్టరత్నాలను ఇమర్జ్ చేసుకోండి, సాక్షాత్ బాబా సమానము. ఒకవేళ బాబా సమానంగా కానట్లయితే కనీసం నిశ్చయబుద్ధి విజయంతులుగా అయ్యి వైజయంతిమాలలోకైతే రండి కదా. ఏ విషయములోనూ ఓడిపోకూడదు, ఏ విషయమైనా రానివ్వండి. విషయము వస్తుంది–పోతుంది, అలానే కూర్చుండిపోదు కానీ మనము విషయాన్ని లోపల కూర్చోబెడతాము. ఒకవేళ ఇతరులతో మాట కలిపి వారు చెప్పినదానికి అంగీకరిస్తూ – అవును, నిజమే, నాతోటి కూడా ఇలా అయింది.... అన్నట్లయితే ఆ విషయము భూతంగా అయిపోతుంది. ఎక్కడ భగవంతుడు! భూతాలను పారద్రోలేవాడు, కలియుగ వినాశనము చేసేవాడు, ఎటువంటి కలహము ఉండకూడదు. ఎక్కడ అడుగు పెడితే అక్కడ శాంతి మరియు ప్రేమ గంగ ప్రవహిస్తుంది. అటువంటి దేవీలు, శక్తులకు ఏం చెప్పను! ఇప్పుడు అందరూ ఒక్కసారిగా అటువంటి యోగాన్ని చెయ్యండి. త్యాగము, తపస్యలలో సేవ మూడవ సబ్జెక్ట్, జ్ఞాన–యోగ–ధారణలలో కూడా నాల్గవ సబ్జెక్ట్. కనుక నంబర్‌వార్ జ్ఞానము, యోగం చెయ్యండి అని జ్ఞానము చెప్తుంది, ధారణామూర్తులుగా అవ్వండి అని యోగము చెప్తుంది, అప్పుడిక సేవ దానికదే జరుగుతుంది. సేవ వెనుక మనము తిరగము, సేవ మన వెనుక దానికదే వస్తుంది. త్యాగవృత్తి కలిగినవారికి తపస్యామూర్తులుగా ఉండేందుకు టైమ్ చాలా ఉంటుంది, సేవ అయితే ఎప్పుడూ హాజిర్ అయి ఉంటుంది, అంతే. హాజిర్ కూడా తప్పనిసరి అని నా మధురమైన అవ్యక్త బాబా చెప్పారు. సరే బాబా. బాబా చెప్పిన విషయము సత్యము, సత్యమే జరుగుతుంది. అచ్ఛా!

## రెండవ క్లాసు

## కుమారీల పట్ల - బాప్‌దాదా మరియు దాదీల ఆశ (జానకి దాది)

అద్భుతమైన కుమారీల గ్రూప్. దాదీ, దీదీ మరియు బాప్‌దాదాలకు మీపై ఎటువంటి ఆశ ఉంది? ఇంత ఆశను పూర్తి చెయ్యటానికి బాబాకు ఎంతమంది పిల్లలు కావాలి! ఎంత పెద్ద బాబానో అంత పెద్ద ఆశను ఉంచుకున్నారా? ఎంత పూర్తి చేస్తే అంత ఉంచుతారు. బాబా, మీకు రిటర్న్‌గా ఏమిచ్చేది, నేను ఎంతగా చేస్తానో మళ్ళీ అంతగా ఇస్తారు అని నేను ఒకసారి బాబాతో అన్నాను. మనసనే అద్దంలో మిమ్మల్ని మీరు చూసుకోండి మరియు బాబాను చూడండి, బాబాకు ఉన్న ఆశ ఏంటి? నేను ఆత్మను, మిమ్మల్ని చూసుకోండి, అమృతవేళ, సాయంత్రము, ఏ సమయమన్నా కానివ్వండి లోపలకు చూసుకోండి, మన్మనాభవ, కళ్ళు తెరిచినప్పుడు మధ్యాజీభవ, ఇంతే. విదేశాలలో చాలా మంది సంపాదిస్తారు మరియు సెంటర్‌ను కూడా నడుపుతారు. సెంటర్‌లో ఉంటారు, ఉద్యోగం కూడా చేస్తారు మరియు యజ్ఞ సేవ కూడా చేస్తారు.

సెకండ్‌లో సైలెన్స్‌లోకి వెళ్ళాలి. ఇందుకు పాటలు, లైట్ యొక్క విషయమే అవసరము లేదు ఎందుకంటే బాబా ప్రతిరోజూ మురళిలో చెప్తారు, భిన్న–భిన్న విధాలుగా యోగము గురించి చెప్తారు. ఏకాగ్రతాశక్తి ఎలా వస్తుంది అని ఎవరో అడిగారు. హృదయము నుండి వస్తుందా లేక మనసు నుండి వస్తుందా? జడ్జిగానైనా అవ్వండి, వకీలుగానైనా అవ్వండి, కానీ ఒకవేళ ఈ ఏకాగ్రతను నేర్చుకోనట్లయితే ఏమీ నేర్చుకోనట్లు. చదువుకోవటానికి–వ్రాసుకోవటానికి కొంత సమయాన్ని ఇచ్చారు, మిగిలిన ఇప్పటి సమయాన్ని దేనికి ఇవ్వాలి? సంగమయుగ సమయము, తెలియదు కదా! బాబా వచ్చి ఉన్నారు, ఎవరి నుండి ఎవరిగా తయారుచేసేదానికి వచ్చారు? ఏ కాలేజ్‌కైతే వెళ్తారో, అక్కడ మీ నుండి ఎవరికో ప్రేరణ కలుగుతూ ఉంటుంది. ఉద్యోగం చేస్తూ కూడా మీ నుండి ప్రేరణ కలుగుతుంది. వీరు ఎవరు అన్నది అర్థం అవుతుంది. కనుక స్వసేవ డబ్బులతో జరగదు, చదువుతో కూడా జరగదు. ఈ చదువు ద్వారా జరుగుతుంది.

గుణాల లిస్ట్ ఉంది, శక్తుల లిస్ట్ ఉంది. 12 గుణాలు మరియు 8 శక్తులు – ఈ రెండూ మనలో రావాలి తప్పకుండా. సంగమ సమయము, ఇది గుర్తు తెచ్చుకోవటం ద్వారా గుణాలు కూడా వస్తాయి, శక్తులు కూడా వస్తాయి. ఎలా వస్తాయి? అరే, బాబా పిల్లలు కదా! బాబా జ్ఞాన సాగరులు, ప్రేమ సాగరులు, ఆనంద సాగరులు. నేను ఈ ప్రపంచములో మరెక్కడకూ వెళ్ళను, ఎక్కడ సాగరము ఉంటుందో అక్కడికి తప్పకుండా వెళ్తాను. నీటిప్రవాహాలు ఎక్కడైతే ఉంటాయో అక్కడకు కూడా వెళ్తాను. నీరు పడుతూ పడుతూ రాయి కూడా ఫరిశ్తాగా అయిపోతుంది. మరి బాబా వాణి నుండి వెలువడిన అమృతము పడుతూ పడుతూ మనము నిజమైన ఫరిశ్తాలుగా అయిపోయాము. పిల్లలూ, అహంకారాన్ని చంపెయ్యండి, దేహ అభిమానాన్ని వదలండి, దేహము నుండి దూరంగా ఉండే అభ్యాసము చేసినట్లయితే సహజయోగులుగా అయిపోతారు అని బాబా అంటారు.

శరీరము నిమిత్తము, దాని ద్వారా మొదట మనసా, తరువాత వాణి, తర్వాత కర్మ చెయ్యండి. మనసు ఎక్కడెక్కడో తిరుగుతూ ఉండటము కాదు. మొదట మనసుపై ధ్యాస పెట్టుకోండి, తరువాత వాణిలోకి రండి. సంగమయుగములో బాబా మన్మనాభవ మంత్రము ద్వారా మనసును లాగేసారు. ఎక్కడ మన మనసు ఉంటుందో, అక్కడ తనువు ఉంటుంది, ధనము ఉంటుంది. తనువులో ఆత్మ ఉంది కానీ బుద్ధిలో ఏముంది! ఆత్మలో మనసు-బుద్ధి ఉన్నాయి. ముందు కూడా మనసు-బుద్ధిలో సంస్కారాలు తయారయ్యాయి, నన్ను గుర్తు చేసినట్లయితే ముందు చేసిన వికర్మలను వినాశనము చేస్తాను, ఇప్పుడు ఏదైనా పొరపాటు చేస్తే క్షమిస్తాను. జీవితాన్ని మంచిగా తయారుచేసుకునే సంకల్పము చేసినట్లయితే నేను శక్తిని ఇస్తాను అని బాబా అంటారు.

ముఖ్యమైన విషయము, ఎప్పటినుండైతే బాబా, బాబా అని అన్నానో అప్పటి నుండి కర్మబంధనాలు కట్ అయిపోయాయి. వదిలిపోయాయి. తల్లి, తండ్రి, సోదరి మొదలైనవారందరూ ఈశ్వరీయ పరివారములోని వారు. పరివారమును చూస్తుంటే సంతోషము కలుగుతుంది. నాకైతే పరివారమును చూస్తుంటే శక్తి వస్తుంది. మొత్తము మధువనము కళను పెంచేవారు ఈ కుమారీలు.

బాబా, ఆత్మనైన నేను ఈ శరీరంలో ఎందుకు ఉన్నాను! మీకొరకే ఉన్నాను, మిమ్మల్ని చూడనా! అరే, భగవంతునిది ఎంతటి సుందరమైన రచన! ఇక రచయిత మరెంత సుందరంగా ఉంటారు! మాలో ఉన్న సంతోషాలను మీ ఎదురుగా పంచుతాము, ఎంత కావాలంటే అంత తీసుకోండి. సంతోషము లేదు అన్నటువంటి రోజు మీకు రానే రాదు.

వీరు బాగుపడరు అని నేను ఎప్పుడూ అనను. అరే, లగనమనే అగ్ని దేనినైనా ఎందుకు చెయ్యలేదు! లగనము అగ్నిలాంటిది. అగ్ని చాలావాటిని భస్మము కూడా చెయ్యగలదు, కొన్నింటిని శుద్ధమైన, స్వచ్ఛమైనవాటిగా కూడా తయారుచేస్తుంది. బంగారాన్ని స్వచ్ఛంగా చేసేందుకు దానిని అగ్నిలో వేస్తారు. కనుక ఈ లగనమనే అగ్ని అనేక కార్యాలను చేస్తుంది, వికర్మలను వినాశనము చేస్తుంది, శ్రేష్ఠ కర్మలను చేసేందుకు శక్తిని ఇస్తుంది. దేనిపైనా లగావ్(ఆకర్షణ) అయితే లేదు కదా అన్నదానిని పరిశీలించుకోవాలి. దేనిపైనైనా లగావ్ ఉన్నట్లయితే లగనమును పెట్టడంలో విఘ్నాలు వస్తాయి, అప్పుడిక సాకులను తయారుచేస్తారు. తమ బలహీనతలను వదలరు, బలహీనత అనుసారంగా ప్లాన్ తయారుచేస్తారు. సమర్పణ అవ్వటానికి భయపడుతున్నారు అంటే బలహీనత ఉన్నట్లే కదా! ఇతరుల సంస్కారాల అనుసారంగా నడవలేకపోయినట్లయితే..... ఇది బలహీనతే కదా. వారిని తల్లిదండ్రుల బంధనము గానీ లేక ఇతర ఏదో ఒక రకమైన బంధనము ఆపుతుంది. కానీ ఎవరికైతే సత్యమైన లగనము ఉంటుందో అటువంటివారిని ఎవ్వరూ ఆపలేరు ఎందుకంటే స్వ లగనము, బాబాకు అటువంటి మంచి పిల్లలుగా అయ్యి ఉండాలి, బాబాతోటి వెళ్ళాలి.

బాబా ఏది చేసేది ఉందో, దానిని చేయించారు, మంచి పురుషార్థము చేసారు. సత్యయుగము కొరకు కూడా అన్ని సామాన్లను సమకూర్చి ఇచ్చారు. బాబా ఇచ్చినవి మంచిగా ప్యాక్ అయిపోయాయి, అవి అక్కడ లభిస్తాయి. కానీ ఇప్పుడేం చెయ్యాలి? వికర్మాజీతులు, కర్మాజీతులు, సంపూర్ణ ఫరిశ్తాలుగా అవ్వాలి. ఫరిశ్తాల పాదాలు భూమిపై

ఉండవు. రెండు చేతులూ ఇచ్చే విధంగా ఇలా ఉంటాయి. ఇంతవరకూ నేనూ ఏదో పట్టుకుని ఉన్నాను, నన్ను ఎవరో పట్టుకుని ఉన్నారు. జైలుపక్షులు లాగా. ఎవరూ బయటకు వెళ్ళకుండా ఉండేటట్లుగా జైలు గోడలు చాలా ఎత్తుగా ఉంటాయి. మహళ్ళ గోడలు కూడా ఎత్తుగా ఉంటాయి, లోపలకు ఎవ్వరూ వెళ్ళకుండా బయట పోలీస్‌వాళ్ళు నిలబడి ఉంటారు. జైలు నుండి బయటకు ఎవరూ రాలేరు. నేను ఎవరిని, అడగండి కదా – ఏం చేస్తున్నాను? జైలుపక్షిని, మహళ్ళలో ఉండేవాళ్ళము. మీరేమనుకుంటున్నారు? ఇంట్లో ఉంటారా లేక జైల్లో ఉంటారా? నేను మహల్‌లో ఉంటానని అనుకుంటాను. అరే, బాబా కోటలో కూర్చుని ఉన్నారు.

ఎవరు చిరునవ్వుతో ఉంటారు? ఎవరికైతే ఏ విషయములోనూ కష్టము ఉండదో వారు నవ్వుతూ ఉంటారు. ఇప్పుడు ఈ అంటు పడుతుంది. బాబా మురళీలలో ఎప్పుడూ కూడా ట్రైనింగ్ అనే మాటను చెప్పలేదు. భూ-భూ అంటూ మీలాగా తయారుచెయ్యండి, తాబేలులా అన్నింటిని ఇముడ్చుకోండి. ఈ ప్రాక్టీస్ చెయ్యలేరా? రెండు పనులు, భ్రమరి భూ-భూ అంటుంది. ఇటువంటి సాంగత్యము లభించినప్పుడు రంగు మారిపోతుంది. బాబా స్మృతి తప్ప మరేదీ లేదు అన్నట్లుగా స్మృతి చెయ్యండి. ఎక్కడ విషయాలు ఉంటాయో అక్కడ బాబా ఉండరు, ఎక్కడ బాబా ఉంటారో అక్కడ విషయాలు ఉండవు. దీనిని నేను ప్రాక్టికల్‌గా చూసాను. బాబాకు ఏవైనా విషయాలను వినిపించటమును నేను ఎప్పుడూ చూడలేదు, బాబా ముందు మాట్లాడేందుకు ఎవ్వరికీ ధైర్యము, శక్తి ఉండేది కాదు. బాబా ఏదైతే స్వర్గ స్థాపన చేస్తున్నారో, ఆ లక్షణాలను ఇక్కడ అనుభవము చేయిస్తున్నారు. సత్యయుగములో రాజ్యము ఉంటుంది, దాని అనుభవమును ఇప్పుడు ఇక్కడ చేస్తున్నాము. నేను రాజులకే రాజును అన్న ఈ నషా ఎప్పుడూ దిగిపోదు. నా నషా ఎందుకు దిగాలి! దాదీతనము యొక్క నషా చూపించినా కూడా నష్టమే. సేవకుడిని, సేవాధారిని. నాకు ఇష్టులూ లేరు, వేస్ట్ కూడా లేదు, ఇదే బెస్ట్. భావనాపూర్వకమైన ఇటువంటి భాషను నేర్చుకుంటున్నారు కదా! నోటి నుండి వెలువడే మాటలలో మిత్రతాభావము ఉండాలి, భావన ఉండాలి, విశ్వాసము ఉండాలి, ఇటువంటి భావము మరియు భావన కలిగిన భాషను మీరు స్వీకరించినట్లయితే పూర్వజులకు కూడా సంతోషము, దాదీకి కూడా సంతోషము.

అందరూ నాపై ఆశను పెట్టుకున్నారు, అందరి నమ్మకమును పూర్తి చెయ్యాలి, బుద్ధిలో మరే విషయమూ లేనే లేదు, వచ్చేందుకు దానికి అనుమతే లేదు. మనసు ద్వారా బుద్ధిలోకి వెళ్తుంది. బుద్ధి వృత్తిని పాడుచేస్తుంది. వృత్తి బుద్ధిని మంచిగానూ ఉంచుతుంది లేదంటే పాడుచేస్తుంది కూడా. ఎటువంటి దృష్టో అటువంటి వృత్తి, మధ్యలో ఉన్నది బుద్ధి. బాబా దృష్టి మహా సుఖకారి. అలా మీరు నేర్పించాలి. టైమ్ ఇవ్వాలి, టైమ్‌ను వేస్ట్ చెయ్యనట్లయితే చాలా టైమ్ మిగులుతుంది. ఇది బెస్ట్, ఇది వేస్ట్ అన్నది తెలుసుకోగలగాలి. ఈ మాత్రం పోల్చుకోగలిగినా కూడా అది మీకు రక్షణనిస్తుంది.

ఒకటేమో తోడు, ఒకటేమో సాంగత్యము, ఒకటేమో స్నేహము, ఒకటేమో ఆధారము. సత్యతతో అవన్నీ కలిసాయి. సాంగత్యము, తోడు, స్నేహము, ఆధారము అన్నీ సత్యతతో కలిసాయి. సాంగత్యము మరియు తోడులో ఉన్న తేడా ఏంటి? సాంగత్యము యొక్క ప్రభావము ఒక్కసారిగా పడుతుంది, కొందరు మంచి మంచి వారికి కొన్ని సార్లు ఎటువంటి సాంగత్యపు రంగు అంటుకుంటుందంటే, వారు అప్పుడు ఇక ఎవరి మాట వినరు. ఎవరైతే మంచి సాంగత్యములో, మంచి కంపనీలో ఉంటారో అటువంటివారికి బాబా తోడు ఇస్తారు. ఆ ఆత్మ దాదీల తోడు కూడా తీసుకుంటారు, నేర్చుకునే భావన ఉంటుంది. ఎక్కడివరకైతే వెళ్తారో అక్కడి వరకూ నేర్చుకుంటారు. నేర్చుకుంటున్నాము అన్న భావన ఉండాలి, సంపూర్ణంగా అయ్యే లక్ష్యము ఉంచుకోవాలి. బాబా మనల్ని లక్ష్యమనే సబ్బుతో శుభ్రపరుస్తున్నారు. బాబా పడే ఈ శ్రమను చూడటం లేదా? బాబా మురళి అంటే ఏంటి? లక్ష్యమును స్మృతి ఇప్పించేది. లక్ష్యము మన ఎదురుగా ఉన్నట్లయితే లక్షణాలు తన వైపుకు ఆకర్షించి మనవద్దకు వచ్చేస్తుంది. మననము, చింతన, మంథనము, స్మరణ. మంథనము, మనసుకు ఏ విషయము మంచిగా అనిపిస్తుందో చింతనలో అదే వస్తుంది, విచారసాగరమంథనము జరిగింది, తరువాత వెన్న బయటకు వచ్చింది, బాబా మహావాక్యాల నుండి

శక్తి వస్తుంది. వాటిని స్మరణ చేస్తే, సర్వ శక్తివంతుడైన పరమాత్మను ప్రతి శ్వాసలో స్మృతి చేసినట్లయితే కలహ క్లేశాలు, శారీరక రోగాలు తొలగిపోతాయి. బాబా ఇచ్చిన అటువంటి మధురమైన జ్ఞానాన్ని సఫలము చెయ్యండి. జీవితాన్ని, సమయము, సంకల్పాలను సఫలము చెయ్యండి. బాబా పిల్లలంటే ఇలా ఉండాలి అన్నదానికి ఉదాహరణమూర్తులుగా అవ్వండి. ఓ.కే. ఓం శాంతి.

## "ఒక్క బాబా స్మృతిలో మగనమై ఉండేవారే మహాయోగులు" గుల్జార్ దాది (1-11-15)

ఓం శాంతి. నేటి ఈ రోజు ఎంత ప్రియమైనది! మనందరమూ పరస్పరంలో ఎంతటి సంతోషాలను పొందుతున్నాము! ఒకరినొకరము చూసుకుంటుంటే ఏం గుర్తు వస్తుంది? మన రాజ్యము ఎంత ప్రియమైనది, ఎంత మధురమైనది..... ప్రతి ఆత్మ ఎంత సంతోషంగా ఉంది, సంతోషములాంటి మందు మరేదీ లేదు. సంతోషము ఉన్నచోట అన్నీ ఉంటాయి. మరి చెప్పండి, ఎంత సంతోషము ఉంది! ఆలోచించండి, ఎవరు లభించారు? ఏం లభించింది? ఎలా తయారుచేసారు? బాబా దిల్‌ఖుష్ రత్నంగా తయారుచేసారు, ఇప్పుడు అలా తయారయ్యారు కదా! వాహ్ బాబా వాహ్! ముందు ఎలా ఉండేవారిమి! ఇప్పుడు ఎలా తయారుచేసారు! మిమ్మల్ని ఇలా తయారుచేసినవారు ఎవరు అని ప్రతి ఒక్కరూ అంటారు. అప్పుడు మనమంటాము – మేరా బాబా. వారు మీ బాబా కూడా కానీ మీరు గుర్తించలేదు కానీ వారు మీ, మా అందరి బాబా. వారిని ఎలా మర్చిపోగలము, వారి స్మృతిలోనే మగనమై ఉండేవారినే మహా యోగులు అని అంటారు. మరి మనమంతా ఎవరము? మహా యోగులము. మనల్ని చూస్తే అందరికీ ఏం గుర్తు వస్తుంది? వీరి బాబా ఎవరు? చెప్పండి, బ్రహ్మాకుమారీల్లారా, మీ బాబా ఎవరు అని అడుగుతారు. అప్పుడు మనము వీరి బాబా అయితే మన బాబా కానీ మన బాబా ఎవరు? మీ బాబా, మా బాబా ఒక్కరే. వారు ఎవరు? శివబాబా. అందరి యొక్క మొట్టమొదటి తండ్రి ఎవరు? శివబాబానే. కనుక ఈరోజు మనము బాబా స్మృతిలో కూర్చుంటాము, ఇంతే, మేరా బాబా, మీఠా బాబా, ప్యారా బాబా. నా బాబానే. వాహ్! ఎంత సంతోషము ఉంటుంది! నా బాబా, వాహ్! భగవంతుడు అందరివాడు కానీ ముఖ్యంగా నావారు, ఎందుకంటే నేను నావారిగా చేసుకున్నాను. ప్రతి ఒక్కరూ మన బాబాను బాబాగా చేసుకోవాలి అనగా నా బాబా అని గుర్తు చేసినట్లయితే సంతోషము, మధురత ఎంతగా వచ్చేస్తాయంటే వారు ఇతరులను కూడా మధురంగా తయారుచేస్తారు. ఇంకా చూడండి, పరస్పరములో కలిసి ఉండే మనమంతా ఎంత మధురంగా ఉంటాము! దుఃఖము, అశాంతి అన్నవాటి పేర్లే లేవు ఎందుకంటే మనము బాబా పిల్లలము. బాబాను అందరూ ఏమని గుర్తు చేస్తారు, సుఖదాత, శాంతిదాత అని అంటారు కనుక మనము వారి పిల్లలము, వారి స్మృతిలో కూర్చున్నట్లయితే మనము కూడా ఏ రూపములో ఉంటాము! మధురమైన మరియు ప్రియమైన బాబాలా మనము కూడా. వారి స్మృతిలో కూర్చుంటాము, మీరు కూడా అలాగే కూర్చుంటారు కదా! ఏ సమయములో ఏమైనా జరగచ్చు కదా. 2-3 మాటలలో చాలా ప్రగాఢమైన మనసుతో "నా బాబా, మీఠా బాబా, ప్యారా బాబా " అని అనండి. ఎంత నావారుగా అవుతారో అంత సంతోషంగా ఉంటారు ఎందుకంటే బాబా అంటే బాబాయే. ఏం జరిగినాగానీ, ప్రపంచంలో దుఃఖము ఉన్నప్పుడు ఎవరిని గుర్తు చేస్తారు? నా బాబాను. నావారని కొందరికి తెలుసు, కొందరికి తెలియదు, కానీ ఉన్నదైతే అందరి బాబా. నా బాబా అంటూ గుర్తు చేసినట్లయితే అన్ని దుఃఖాలు దూరము. కాబట్టి ఇంతే, నా బాబా, ప్యారా బాబా. ఇంత మధురమైన బాబాగా మరెవ్వరూ ఉండజాలరు. ఎప్పుడైనా ఏదైనా దుఃఖపు అల వచ్చిందంటే బాబావద్దకు వెళ్ళిపోండి, మేరా బాబా, ప్యారా బాబా, ఇంతే. ప్యారా మరియు మేరా, వీటిలో మునిగిపోయినట్లయితే అన్ని దుఃఖాలు దూరమైపోతాయి, బాబా మరియు నేను ఒకరికొకరిలో ఇమిడిపోతాము. సరేనా, ఇదైతే 5 నిముషాల విషయము. ఎప్పుడైనా ఏదైనా కింద-మీద అయినా, దుఃఖపు అల వచ్చినా లేక అశాంతి వచ్చినా దీనిని గుర్తు పెట్టుకోండి, అంతే, మేరా........ మేరా ఏంటి? దుఃఖము నాది కాదు, నాది ఏంటి? బాబా. ఇంతే, నాది అన్నది వచ్చిన చోట కేవలము బాబానే గుర్తు రావాలి. నావి అన్నవన్నీ సమాప్తము, కేవలము ఒక్కరి స్మృతే ఉండాలి. మేరా

బాబా. బాబా అని అన్నారు అంతే, సుఖము వచ్చేసింది. వారిలోనే మునిగిపోండి. దుఃఖపు గుర్తులు కూడా ఉండవు. నా బాబాగా అయితే ఉండనే ఉన్నారు కనుక వారిని గుర్తు చేసినట్లయితే ఇతర మేరా, మేరా (నావి, నావి) అన్నవన్నీ సమాప్తము. నా బాబా ఎవరు అన్నదాని విస్తారము లోలోపలే నడుస్తూ ఉండాలి. నా బాబా ఎవరు? నా బాబా సుఖదాత. నా బాబా శాంతిదాత. నా బాబా అన్నీ ఇచ్చే తండ్రి. ఏం కావాలన్నా బాబా నిండుగా చేసేస్తారు. ఇతరులు ఎవరిని అడిగినా ఏమీ అవ్వదు కానీ బాబాను మేరా బాబా అని అన్నట్లయితే బాబా నిండుగా చేసేస్తారు. ఎప్పటికీ వారు నావారుగా అయిపోతారు. అచ్ఛా! ఓం శాంతి!

## ప్రకాశమణి దాదీగారి అమృతవచనములు

## "ఈశ్వరీయ మర్యాదలే మన స్వధర్మము, మర్యాదలను దృఢతాపూర్వకంగా పాలన చెయ్యండి"

1. సంగఠనను ఏకమతంగా తయారుచేసేది నమ్మకము. ఎప్పుడైతే పరస్పరములో ఒకరిపై మరొకరు నమ్మకము పెట్టుకుంటారో అప్పుడు తప్పకుండా సహయోగము లభిస్తుంది. మీ కార్యమంటే నా కార్యము. నమ్మకము ఉంటే నేను-నువ్వు, నీది-నాది ఇవన్నీ సమాప్తమైపోతాయి. నమ్మకము ఉన్నట్లయితే ఎప్పుడూ అభిమానము రాదు. మీ మహిమే నా మహిమ. మీ గొప్పే నా గొప్ప కనుక మనము మన సమానమైన తోటి సహచరులకు ఎంత గౌరవమును ఇవ్వాలంటే వారు వారికైవారే మనకు ఇవ్వాలి, అడిగే అవసరము ఉండదు, ఇది కూడా మర్యాద.
2. ప్రతి ఒక్కరిలోని విశేషతను చూడాలి. ప్రతి ఒక్కరిలో బాబా ఏదో ఒక ప్రత్యేకతను తప్పకుండా నింపారు. గొప్పంతా బాబాదే, నాది కాదు. సదా మీ ఎదురుగా బాబా లక్ష్యంగా ఉండాలి. బాబా మనల్ని నిమిత్తంగా చేసారు.
3. లా ను చేతిలోకి తీసుకోవటము, ఆటంకాలను కలిగించటము, ఇవి మన పనులు కావు. నేను ఎప్పుడు కూడా లా ను చేతిలోకి తీసుకొనే ప్రయత్నం చెయ్యలేదు. మనకు బాబా ఏ సేవను ఇస్తారో దానిని ప్రాణాలిచ్చైనా సరే చెయ్యాలి, ఇది మన లక్ష్యము. నమ్మకమును పోగొట్టే ముల్లు ఈర్ష్య. కావున మనం ఆత్మలతో ఈర్ష్య పడకూడదు. ఈర్ష్య పడాలంటే బాబాతో పెట్టుకోండి ఎందుకంటే మనము బాబా సమానంగా అవ్వాలి.
4. ఈర్ష్య పడటము మంథర పని. నేను మంథరగా అవ్వను అని ప్రమాణము చెయ్యండి. ఈర్ష్య లేక విరోధ భావన ఇతరులను నిందింపచేస్తుంది. ఈర్ష్యపడటము రావణుని మతము, బాబాది కాదు.
5. ప్రతి ఒక్కరు చెప్పేదానిలోని భావనను అర్థం చేసుకోవాలి, స్వభావమును చూడవద్దు. ఒకవేళ ఎవరిలో అయినా తప్పు కనిపించినట్లయితే బాబా మనకు ఇముడ్చుకునే శక్తిని కూడా ఇచ్చారు. ఎప్పుడు కూడా ఒకరి విషయాలు మరొకరి వద్ద వర్ణించవద్దు. వినండి, కానీ వాటిని అక్కడిక్కడే వినీ విననట్లుగా వదిలేయండి. తప్పును లోపల పెట్టుకోవటం ద్వారా వైబ్రేషన్‌లు పాడవుతాయి. ఇతరుల తప్పును తమ తప్పుగా భావించండి.
6. స్థితిని సదా సుఖమయంగా ఉంచుకోండి. ఎప్పుడూ కూడా విసిగిన మనసు, బాధ కలిగిన మనసు ఉన్నవారిగా అవ్వకండి. కొందరు తప్పుగా అవమానిస్తారు, కొందరు సత్యంగా ఉంటారు. ప్రపంచ సంఘర్షణలు అనేకం వస్తాయి కానీ మనము ఉదాసీనులుగా అవ్వకూడదు. రాయి కూడా నిరంతర నీటి అలల తాకిడికి పూజ్యనీయంగా అవుతుంది. కనుక మనము కూడా అన్నింటినీ సహించుకుని నడవాలి. అలజడిని సమాప్తము చేసుకునేందుకు సాధనము - బాబాతో మాట్లాడటము. బాబా వద్దకు వెళ్ళినట్లయితే బాబా వారికి వారే అడుగులలో బలాన్ని నింపుతారు.
7. నేను ఏ ఆత్మపైనా ఆధారపడకూడదు. ఆత్మపై ఆధారపడటం ద్వారా బ్యాలెన్స్ తప్పుతుంది. బాబాపై ఆధారపడండి. ఒకరిద్దరి ఆధారమును తీసుకుని నడవటము పూర్తిగా తప్పు. నాకైతే సహచరులు కావాలి, సహయోగము కావాలి.... ఇలా అనుకోకూడదు. నా సహచరుడు ఒక్క బాబా. నేను బాబా నుండే సహయోగము తీసుకుంటాను.
8. ఇతరులను సంతుష్టపరచటము - ఇది చాలా పెద్ద పుణ్యము, దీని ద్వారా మన ఆత్మకు బలం లభిస్తుంది. ఎవరి గుణాలకూ మోహితమవ్వకూడదు. సదా బాబాను ముందు ఉంచుకోండి. బాబాను ఆధారంగా చేసుకున్నట్లయితే ఎవరిలోనూ ఇరుక్కోరు.

9. మన ప్రపంచము బాబా కనుక వీళ్ళు నా స్టూడెంట్లు, వీరు నావారు అన్న భావన లోపల ఎప్పుడూ రాకూడదు. ఏవిధమైనటువంటి స్వార్థము ఉండకూడదు. స్వార్థము అధీనులుగా చేస్తుంది. ఏ దేహధారి పైనైనా స్నేహము కలిగింది అంటే అర్థం స్వార్థం. ఈ స్వార్థము ద్వారా ఈశ్వరీయ మర్యాదల ఉల్లంఘన జరుగుతుంది. సాకార బాబా ఎప్పుడూ మాకు స్నేహాన్ని ఇచ్చారు కానీ స్వార్థంతో కూడిన స్నేహాన్ని ఇవ్వలేదు. కనుక మన బాబా ఎలా నిస్వార్థంగా ఉండేవారో అలా నిస్వార్థంగా అయినట్లయితే అందరి నుండి అతీతము మరియు ప్రియమైనవారిగా అయిపోతారు.

10. నాకు ఎటువంటి ఆధారమూ లేదు అని ఇలా ఎప్పుడూ ఆలోచించకండి. విఘ్నాలను చూసి గాభారా చెందకండి. ఎంత పెద్ద విఘ్నమైనాగానీ దానిని మీ సంకల్పము కంటే పెద్దదానిగా ఎప్పుడూ చెయ్యకండి. మూలాన్ని తెలుసుకుని దాని బీజాన్ని కట్ చెయ్యండి. మూలం ఏంటి అన్నదానిని తెలుసుకోండి.

11. మాయను డోంట్‌కేర్ చెయ్యటం మంచిది. పరస్పరములోని వారిని డోంట్‌కేర్ చెయ్యకూడదు. ఎవరైతే తోటివారిని డోంట్‌కేర్ చేస్తారో వారి నాలుకకు కళ్ళెం ఉండదు. నోటికొచ్చింది మాట్లాడుతుంటారు, ఇటువంటి స్వభావము కూడా డిస్ సర్వీస్ చేస్తుంది.

12. మొండి స్వభావము కూడా జ్ఞానములో చాలా విఘ్నాలను వేస్తుంది. మొండిచేసేవారు తమకు మరియు ఇతరులకు కూడా నష్టాన్ని కలుగచేస్తారు. ఎక్కడైతే హా జీ అన్న స్వభావము ఉంటుందో అక్కడ అందరూ పూల వర్షాన్ని కురిపిస్తారు. ఆశీర్వాదాలను ఇస్తారు, మొండి ఉన్నచోట నీటి కుండ కూడా ఎండిపోతుంది. ఎప్పుడూ మూడ్ ఆఫ్ అవ్వకూడదు. మూడ్ ఆఫ్ అయ్యి ఎవరికైనా మురళిని వినిపించినట్లయితే బాబా స్టేజ్‌పైన కూర్చున్నా కూడా పాపం తగుల్తుంది.

13. తమ పెద్దవారి నమ్మకం ఎప్పుడూ పోగొట్టుకోకూడదు, సదా స్వమానములో ఉండాలి. ఇది నా పాత సంస్కారము అని ఇలా ఎప్పుడూ ఆలోచించకండి. ఇలా ఆలోచించటము కూడా దాని పాలన చెయ్యటము అవుతుంది. పాత సంస్కారాలు అసత్యమైన భోజనము. మరి ఇటువంటి భోజనాన్ని భోగ్‌గా బాబా ముందు ఉంచుతారా! నావైతే దివ్య సంస్కారాలు, ఈశ్వరీయ సంస్కారాలుగా ఉండాలి. చాలా సమయము నుండి పాలింపబడుతున్న సంస్కారాలు, ఆ అన్ని సంస్కారాలను కాల్చేసే దృఢ సంకల్పము చెయ్యండి. రియలైజ్ చేసి వాటిని సమాప్తము చెయ్యండి. ఎప్పుడైతే వ్యర్థ సంస్కారాలు సమాప్తమైపోతాయో అప్పుడే వ్యర్థ సంకల్పాలు కూడా అంతమైపోతాయి. మనము కొత్త ఒడిని తీసుకున్నాము, మనది అతీతమైన జన్మ. మనము బ్రహ్మాకుమారులమైనట్లయితే ఈ పరివర్తన చెయ్యండి.

14. ఎవరిలో అయినా ఏదైనా పాత అలవాట్లు ఉన్నట్లయితే, ప్లీజ్, వాటిని సమాప్తము చెయ్యండి. బాబా యొక్క లగనము, బాబా యొక్క అమితానందము – ఈ చింతనలోనే ఉండండి. మిమ్మల్ని ఆశీర్వాదాల ఆధారంపై నడిపించండి. బాబా నుండి ఆశీర్వాదాలను తీసుకుంటూ నడవండి. నాకు ప్రతి ఆత్మ నుండి తప్పకుండా ఆశీర్వాదము లభించాలి. ఆశీర్వాదాలు మన ప్రియమైనవి, ప్రేమయే మన ఆశీర్వాదాలు. ఎక్కడైతే అందరికీ నా పట్ల, నా సేవ పట్ల ప్రేమ ఉంటుందో అక్కడ నా బాబా ఆశీర్వాదాలు ఉంటాయి, వీటి వలననే నా ఆత్మ ఉన్నతి జరుగుతుంది. ఇది మన అంతిమ జన్మ, అంతిమ క్షణం, మనకు ఎవరి ఆశీర్వాదాలైనా లేనట్లయితే ఏ విధంగానైనా వారి నుండి ఆశీర్వాదాలను తప్పకుండా తీసుకోవాలి.

15. బాబా వద్ద స్వాహా అయిన మన పిల్లలలో అనుమానము, మూడ్ ఆఫ్, పరచింతన, ఈర్ష్య, ద్వేషము మొదలగు త్రాళ్ళు ఉండకూడదు. ఈ త్రాళ్ళను కూడా ఈ యజ్ఞములో స్వాహా చెయ్యండి. ఇదే సత్యమైన మంగళ మిలనము.

16 ఎక్కడ నియమము ఉంటుందో అక్కడ సంయమము ఉంటుంది. ఎక్కడైతే కాయదా(నియమము) ఉంటుందో అక్కడ ఫాయదా(లాభము) ఉంటుంది. ఈశ్వరీయ మర్యాదలే మన స్వధర్మము. అందరినీ ప్రేమించండి కానీ ప్రేమను ఇవ్వకండి, బాబాతో సంబంధాన్ని జోడింపచెయ్యండే కానీ స్వయముతో కాదు. ఏదో పై పై వ్యవహారాలు చెయ్యకండి, గంభీరంగా ఉండండి. ఈ ఈశ్వరీయ విశ్వ విద్యాలయ నియమము, దూరంగా ఉండండి, సంతోషంగా ఉండండి, పని వరకు పని, అంతే.

ఓం శాంతి.